## మహిళలు రాజకీయంగా ఎదగాలి

- భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉజ్వల సృజన

సంఘం జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మహిళలు

చేవెళ్లటౌన్, జూన్ 6 : మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉజ్వల సృజన, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు నీలమ్మ, సీ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మండల కేంద్రంలో సంఘం మండల అధ్యక్షురాలు వడ్ల మంజుల అధ్యతన వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కమల, యాదగిరి, విజయ, రమాదేవి, వెంకటమ్మ, సువర్ణ, అంజమ్మ, రేణుక, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రరాజేశ్వర్‌రావుకు ఘన నివాళి

నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

పెద్దఅంబర్‌పేట, జూన్ 6: త్యాగానికి, నీతి నిజాయితీకి జన సేవాదళ్ వ్యవస్థాపకుడు, కామ్రేడ్ చంద్ర రాజేశ్వర్‌రావు మరోపేరని సీపీఐ నాయకులు అన్నారు. గురువారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధి రావినారాయణ రెడ్డి కాలనీలో చంద్ర రాజేశ్వర్‌రావు చిత్రపటానికి పూలమాలేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, పార్టీ నాయకులు నర్సింహ, నవనీత, పుల్లయ్య, నిరంజన్, యాదగిరి, నారాయణ రెడ్డి, దేవమ్మ, చందన, వీరేశ్, వినోద్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కబేళాకు తరలిస్తున్న పశువుల పట్టివేత

పోలీసులు పట్టుకున్న పశువులు

యాచారం, జూన్ 6 : కబేళాకు తరలిస్తున్న 14 పశువులను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన మండలంలోని మాల్ బార్డర్ చెక్ పోస్టు వద్ద గురువారం జరిగింది. ఎస్ఐ వెంకటనారాయణ వివరాల ప్రకారం.. మాల్ బార్డర్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. నల్లగొండ జిల్లా మల్లెపల్లికి చెందిన రమేశ్ నరేందర్ అనే వ్యక్తులు మల్లెపల్లి సంతలో పశువులను కొనుగోలు చేసి కబేళాకు తరలిస్తున్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా మినీ డీసీఎంలో తరలిస్తున్న 11ఆవులు, 3ఎద్దులను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. వారితో పాటు డ్రైవర్ శివను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పశువులను గోశాలకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

చేవెళ్లటౌన్, జూన్ 6 : మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను మండల బీజేపీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దేవుని శర్వలింగం, నాయకులు ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్, యాదగిరి, రామచందర్, శంకరాచారి, జైపాల్ గౌడ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మొయినాబాద్, జూన్ 6 : బాకారం జాగీర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ 2005-06 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చాల సంవత్సరాల తరువాత అంతా కలవడంతో ఉత్సాహంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## నర్సరీ నిర్వహణపై నిర్లక్ష్యం తగదు

నర్సరీలోని మొక్కల వివరాల రికార్డును పరిశీలిస్తున్న సీడీపీవో శాంతిశ్రీ

మంచాల, జూన్ 6 : నర్సరీల్లో మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం తగదని మండల ప్రత్యేకాధికారి, సీడీపీవో శాంతిశ్రీ అన్నారు. గురువారం లింగంపల్లి గ్రామంలో వన నర్సరీల్లోని మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్నందున గ్రామంలో అవసరమున్న చోట మొక్కలను నాటాలని సూచించారు. గతంలో ప్రత్యేక ప్రకృతి వనం, రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు ఎక్కడైనా ఎండిపోతే వెంటనే వాటి స్థానంలో మొక్కలు నాటాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ తేజ్‌సింగ్, సూపర్ వైజర్ కల్పన, పంచాయతీ కార్యదర్శి శిరీష, ఏపీఎం శోభ పాల్గొన్నారు.

షాబాద్‌లో బడిబాట కార్యక్రమం ర్యాలీ నిర్వహిస్తున్న హెచ్ఎంలు గోవింద్, వసంతయామిని తదితరులు

షాద్‌నగర్‌రూరల్ : రాయికల్ గ్రామంలో బడిబాట ర్యాలీని నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆదిబట్ల ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

# బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

- జిల్లాలో బడిబాట కార్యక్రమం
- ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు

షాబాద్, జూన్ 6: బడీడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని షాబాద్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు గోవింద్, వసంతయామిని అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన విద్యనందిస్తున్నట్లు తెలిపారు. శంకర్‌పల్లి మండలం సంకెపల్లి గ్రామంలో హెచ్ఎం సులోచన, పంచాయతీ కార్యదర్శి నరహరి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్.నర్సింహులు, డేవిడ్‌రెడ్డి, ఆంజనేయులు, మల్లికార్జున్, హన్మంత్, వెంకటేశం, నాగయ్య, క్లస్టర్ సీఆర్పీ లింగం, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆదిబట్ల :** ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని ఆదిబట్ల ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వర్కాల పరమేశ్ అన్నారు. ఆదిబట్ల ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పాఠశాల స్థాయి సమావేశం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బుచ్చయ్య, అశోక్, రామ్మోహన్, జంగయ్య, విజయలక్ష్మి, ఇందిరాదేవి, చైర్మన్ మమత, వివో సభ్యులు మాధురి, అంగన్‌వాడీ టీచర్లు బేబీ, సుజాత పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంరూరల్ :** బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీడీవో క్రాంతికిరణ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రాయపోల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం హెచ్ఎం శ్రీనివాస్‌తో కలిసి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, ఉన్నత పాఠశాల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లావణ్య, పద్మ, అంగన్‌వాడీ టీచర్లు సరస్వతి, భారతమ్మ, శివరాణి పాల్గొన్నారు.

చేవెళ్లరూరల్ : అంతారం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మంచాలలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌చార్జి ఎంఈవో వెంకట్‌రెడ్డి

**చేవెళ్లరూరల్ :** బడీడు పిల్లను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అక్షరాస్యత పెంపునకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అంతారం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రామారావు అన్నారు. 'బడిబాట' కార్యక్రమం చేవెళ్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభమైంది. విశాలమైన తరగతి గదులు, ప్రత్యేక తరగతులతో పాటు వ్యక్తిగత శుభ్రత, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ తదితర వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరిగి మల్లేష్ కుమార్, మాణిక్యరావు, నర్సింహులు, హని, ఉష, రేష్మ, సరిత, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌రూరల్ :** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉపాధ్యాయులు అన్నా రు. ఫరూఖ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమా న్ని నిర్వహించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారి ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తారన్నారు.

**తుర్కయంజాల్ :** పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కొహెడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుపతి భాయి అన్నారు. మున్సిపాలిటీ పరిధి కొహెడ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు స్వప్న, ఉపాధ్యాయులు దన్నెరాజు, జగన్‌రాజు, నరసింహ, లక్ష్మణ్, గోపాల్‌రెడ్డి, రాధా మాధవి, కొండయ్య, మంజుల, కృష్ణకుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

**యాచారం :** గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**మొయినాబాద్ :** ప్రతి విద్యార్థి బడిలో ఉండే విధంగా చర్యలు చేపడుదామని మండల అభివృద్ధి అధికారి సంధ్య అన్నారు. బడి బాట కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించారు. నాగిరెడ్డిగూడ గ్రామంలో ఆమె మాట్లాడుతూ.. గ్రామాలను అక్షరాస్యత గ్రామాలుగా మార్చడం కోసం ప్రతి పిల్లవాడు చదువుకునే విధంగా అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య, కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లు :** గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం తమ పాఠశాలలో గతంలో సాధించిన ఫలితాల కరపత్రాలను విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేస్తూ ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మంచాల :** వివిధ గ్రామాల్లో ఇన్‌చార్జి ఎంఈవో వెంకట్‌రెడ్డి బడిబాట ర్యాలీని ప్రారంభించారు. ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**అబ్దుల్లాపూర్‌మెట్ :** బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించడమే లక్ష్యమని అనాజ్‌పూర్ ప్రభుత్వ పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కరుణ అన్నారు. మండలంలోని అనాజ్‌పూర్, కొత్తగూడంతో పాటు పలు గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, దేవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్, పుల్లారెడ్డి, కిషోర్‌కుమార్, కమలకుమారి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో బడి బాట కార్యక్రమం

మొయినాబాద్‌లోని శ్రీరాంనగర్‌లో బడిబాట ర్యాలీ ..

# నాణ్యమైన విత్తనాలను అందించాలి

- మండల వ్యవసాయ అధికారులు

శంకర్‌పల్లిలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి సురేశ్‌బాబు

షాబాద్, జూన్ 6: డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని శంకర్‌పల్లి మండల వ్యవసాయశాఖ అధికారి సురేశ్ బాబు అన్నారు. గురువారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. అనంతరం దుకాణాల్లో విత్తన నిల్వలు, స్టాక్ బోర్డులను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. డీలర్లు ఎవరైనా విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఏఈవోలు, ఫర్టిలైజర్ డీలర్లు తదితరులున్నారు.

కడ్తాల్ : ఫర్టిలైజర్ దుకాణంలో విత్తనాలను పరిశీలిస్తున్న ఏవో శ్రీలత

**అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు**

కడ్తాల్: విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలోని విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. విత్తనాలు విక్రయించినప్పుడు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. ఈ-పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని, నకిలీ విత్తనాలను ఎవరైన అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈవోలు అభినవ్ రెడ్డి, డీలర్లు శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

షాబాద్ : పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న సీఆర్పీలు లింగం, దుర్గేశ్ తదితరులు

షాబాద్, జూన్ 6 : మండలంలో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలకు విద్యాశాఖ సిబ్బంది పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు సీఆర్పీలు లింగం, దుర్గేశ్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ నెల 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం అవుతుండటంతో మండలంలోని 41 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఆర్‌పీ గోవర్ధన్, విద్యాశాఖ సిబ్బంది తదితరులున్నారు.

**మంచాల :** ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ ఉచితంగా అందజేసే పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విద్యా వనరుల కేంద్రంలో ఎంపీడీవో బాలశంకర్ ప్రారంభించారు. మండలంలో 3112 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు కే జగదీశ్, ప్రసాద్, కాళ్ల గిరిప్రసాద్ పాల్గొన్నారు.

మంచాల : పాఠ్యపుస్తకాల పంపిణీని ప్రారంభిస్తున్న ఎంపీడీవో బాలశంకర్

## చర్యలు తీసుకోవాలి

ఎంపీపీ సుకన్య

యాచారం, జూన్ 6: మండలంలో అనుమతులులేని ప్రైవేట్ పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సుకన్య అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ..ప్రభుత్వ అనుమతులు లేకుండానే అడ్మిషన్లు ప్రారంభించడం ఏంటని ఆమె ప్రశ్నించారు. అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకొని వ్యాపారం చేయాలని చూస్తున్న యాజమాన్యం, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు.

## నేడు సర్వసభ్య సమావేశం

యాచారం, జూన్ 6: మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11గంటలకు ఎంపీపీ కొప్ప సుకన్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నరేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జడ్పీటీసీ, మండల ఎంపీటీసీలు, అన్ని శాఖలకు సంబందించిన మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## షాద్‌నగర్‌లో మోస్తరు వర్షం

షాద్‌నగర్‌టౌన్, జూన్6: షాద్‌నగర్‌లో గురువారం మోస్తరు వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడింది. కురిసిన వర్షంతో పలుకాలనీల్లోని వీధుల్లో వర్షపునీరు నిల్వడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. మున్సిపాలిటీలోని 2, 18, 21వ వార్డుల్లో నివాసాల మధ్య నిలిచిన వర్షపు నీటిని మున్సిపల్ కమిషనర్ వెంకన్న పరిశీలించి వర్షపునీరు నిల్వకుండా చర్యలు తీసుకున్నారు. వర్షపు నీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులకు

వర్షపునీటిని సిబ్బందితో తొలగింపజేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకన్న

## రక్తదాన శిబిరం విజయవంతం

రక్తదాన శిబిరంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

ఆమనగల్లు, జూన్ 6 : రక్తదానం మహాదానమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. ఆమనగల్లు మండల కేంద్రంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం తన జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో దాదాపు 128 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌సింగ్, గోరటి నర్సింహ, శ్రీశైలం, కౌన్సిలర్లు సుందూరి శేఖర్, లక్ష్మణ్, విజయ్ కృష్ణ, నాయకులు అనిల్, రవి రాథోడ్, ప్రశాంత్, కండె సాయి, రాజు, భగవన్‌రెడ్డి పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని బీజేపీ మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.